





# ఐసీఎఫ్ఏఐ చరిత్రలో మరో మైలురాయి

**అంతర్జాతీయ సంస్థ జెల్ ఎడ్యుకేషన్ తో ఐసీఎఫ్ఏఐ ఒప్పందం**

**మన దేశ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి గొప్ప అవకాశాన్ని సృష్టించిన ఐసీఎఫ్ఏఐ**

**అంతర్జాతీయ స్థాయిలో విద్యా, ఉపాధి అవకాశాల దిశగా ప్రయాణం**

**విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సులభమైన దారి**

**ప్రొఫెషనల్ విద్యలో గ్లోబల్ భాగస్వామ్యాన్ని పొందడమే లక్ష్యం**

**అకౌంట్స్ మరియు ఫైనాన్స్ విద్యార్థులకు సువర్ణమైన అవకాశం**

**ఒప్పందంపై సంతకాలు చేసిన జెల్ ఎడ్యుకేషన్ తరపున సహ-స్థాపకులు శ్రీ అనంత్ బెంగానీ,శ్రీ రాజీవ్ పరక్కల్, ఐసీఎఫ్ఏఐ తరపున రిజిస్ట్రార్ డా.విజయలక్ష్మి వైస్ చాన్సలర్ డా.ఎల్. ఎస్.గణేష్ లు**




**జ్ఞానతెలంగాణ,స్టేట్ బ్యూరో ప్రధాన ప్రతినిధి :**
గ్లోబల్ అకౌంటింగ్ అర్హతలను అభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యా సహకారం, పాఠ్యాంశాల సమన్వయం మరియు వృత్తిపరమైన అభివృద్ధిని అందించడమే లక్ష్యంగా ICFAI ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఒక డీమ్డ్ విశ్వవిద్యాలయం(IFHE), జెల్ ఎడ్యుకేషన్ తో ఒక ముఖ్యమైన అవగాహన ఒప్పందాన్ని (MoU) కుదుర్చుకుంది జెల్ ఎడ్యుకేషన్అనేది ఇండియాలో అసోసియేషన్ ఆఫ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ (ACCA), యూకే యొక్క అధికార ప్రతినిధి సంస్థ ఈ ఒప్పందం ద్వారా IFHE మరియు ACCA మధ్య దీర్ఘకాలిక అకడమిక్ భాగస్వామ్యానికి బాటలు వేయడానికి దారి ని సుగమం చేసింది. ఈ ఒప్పందం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, గ్లోబల్ అకౌంటింగ్ అర్హతలను అభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యా సహకారం, పాఠ్యాంశాల సమన్వయం మరియు వృత్తిపరమైన అభివృద్ధిని అందించడమే. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఫైనాన్స్ మరియు అకౌంటింగ్ విద్యను మెరుగుపరచడమే కాకుండా, విద్యార్థులకు గ్లోబల్ కెరీర్ అవకాశాలను సృష్టించడంలో ఇది కీలకపాత్ర పోషించనుంది కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాల్సిన బాధ్యత ఈ ఒప్పందం ద్వారా నెరవేరుతుందన్నారు.ఈ ఒప్పందం ద్వారా మన విద్యార్థులు హైలీ స్పెషలైజ్డ్ క్వాలిఫికేషన్, పొంది ఇంటర్నేషనల్ గా ఇండియన్ టాలెంట్ ప్రదర్శిస్తారన్నారు. ప్రొఫెసర్ విజయలక్ష్మి, రిజిస్ట్రార్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ వారు మాట్లాడుతూ ఈ యొక్క ఒప్పందం తమ సంస్థకు గొప్ప మైలురాయి అన్నారు ఈ అంగీకారం ద్వారా ICFAI లో చదివేటటువంటి విద్యార్థులకు అత్యంత ఉన్నతమైన విద్యను చేయడమే ఎక్కువ నాలెడ్జ్ సంపాదించడానికి అవకాశం ఉంటుందని , ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాలు చేసుకోవడానికి అర్హులవుతారన్నారు. ఈ ఒప్పందం IFHE యొక్క అకడమిక్ ప్రావీణ్యం మరియు ప్రొఫెషనల్ విద్యలో గ్లోబల్ భాగస్వామ్యాన్ని చాటుతుందన్నారు. ఈ ఒప్పందంపై జెల్ ఎడ్యుకేషన్ తరపున సహస్థాపకులు శ్రీ అనంత్ బెంగానీ మరియు శ్రీ రాజీవ్ పరక్కల్, IFHE తరపున రిజిస్ట్రార్ డా.విజయలక్ష్మి మరియు వైస్ చాన్సలర్ డా.ఎల్.ఎస్.గణేష్ లు సంతకాలు చేశారు ఈ సమావేశంలో డా.సి.పద్మావతి,డా.కె.ఎల్.నారాయణ,డా. సంజయ్ ఫులోరియా,డా.సీతమ్మ,డా.దామోదర్ రెడ్డి , అసిస్టెంట్ మేనేజర్ పాషా,డా.సంజిత్ దత్తా,డా.వేణుగోపాల్,డా.రాజ్యలక్ష్మి,డా.సరవణన్,డా.ముకేష్ కుమార్,డా. అశోక్ కుమార్ తదితరులు హాజరయ్యారు.






నమస్తే తెలంగాణ




శంకర్‌పల్లి మండలం దొంతాన్‌పల్లి వద్ద గల ఇక్ఫాయి ఫౌండర్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఒక డీమ్డ్ విశ్వ విద్యాలయం జెల్ ఎడ్యుకేషన్‌తో మంగళవారం అవగాహన ఒప్పం దాన్ని కుదుర్చుకొన్నారు. ఈ ఒప్పం దంపై జెల్ ఎడ్యుకేషన్ తరపున సహ స్థాపకులు అనంత్ బెంగాలీ, రాజీవ్ పరాక్కల్, ఇక్ఫాయి విశ్వవిద్యా లయం తరపున రిజిస్ట్రార్ డాక్టర్ విజయలక్ష్మి వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎల్ఎస్ గణేష్ సంతకం చేశారు.

- శంకర్‌పల్లి జూలై 29

30/07/2025 | Rangareddy | Page : 2
Source : https://epaper.ntnews.com/

PRAGATHI EXPRESS ENGLISH DAILY HYDERABAD

# IFHE signs MoU with Zell Education – paving way for strategic partnership with ACCA, UK




Pragati Express Shankar Palli: ICFAI Foundation for Higher Education (IFHE), a deemed university, has signed a significant Memorandum of Understanding (MoU) with Zell Education. Zell Education is the official representative body of the Association of Chartered Certified Accountants (ACCA), UK, in India. The agreement marks the beginning of a long-term academic partnership between IFHE and ACCA. The main objective of the agreement is to provide academic collaboration, curriculum coordination and professional development to students pursuing global accounting qualifications. It will not only enhance finance and accounting education in line with international standards, but will also play a key role in creating global career opportunities for students. The agreement was signed by Co-founders Mr. Anant Bengani and Mr. Rajiv Parakkal on behalf of Zell Education, Registrar Dr. Vijayalakshmi and Vice Chancellor Dr. L. S. Ganesh on behalf of IFHE. The meeting was attended by Dr. C. Padmavati, Dr. K. L. Narayana, Dr. Sanjay Fuloria, Dr. Seethamma, Dr. Damodar Reddy, Architect Munawar Pasha, Dr. Sanjib Dutta, Dr. Venugopal, Dr. Rajyalakshmi, Dr. Saravanan, Dr. Mukesh Kumar, Dr. Ashok Kumar and others. The agreement showcases IFHE's academic excellence and global partnership in professional education.